W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
30-4-2025



## చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



10

యాసంగి పంట చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళ వారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు, భూభారతి చట్టం అమలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

## ఎమ్మెల్యే పాయం కొవ్వొత్తులతో నిరసన

జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు.ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని పాయం అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.




08



03

# భగ్గుమన్న ఆది

## నాకు తెలియకుండానే నా పరిధిలో అభివృద్ధి పనులా?

దమ్మపేట, మహా

- గిరిజన ఎమ్మెల్యే అంటే అంత చులకనా?
- తమాషాగా ఉందా...డి.ఈ...?
- 15కోట్ల పనులు ఎలా శంఖుస్థాపన చేస్తారో చూస్తా....
- ఆర్ అండ్ బి అధికారులపై ఆగ్రహించిన ఎమ్మెల్యే జారె
- మంత్రి తుమ్మల ఎదురుగానే అశ్వారావుపేట ఎమ్మెల్యే ఫైర్
- పూసుకుంట పర్యటనలో ఘటన
- సముదాయించి ,తన కారులో తీసురువెళ్ళిన మంత్రి తుమ్మల



ఎమ్మెల్యే అంటే ఫ్లవర్ అనుకొంటిరా....? ఏమి...? ఫైర్... అంటూ ఆర్‌అండ్ బి శాఖాధికారుల తీరుపై స్థానిక అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ తీవ్ర ఆగ్రహంతో ఫైర్ అయ్యారు. మండలంలోని పూసుకుంట ,కటుకూరు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏకంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎదురు గానే గాంభీర స్వరంతో రవాణాశాఖ అధికారుల తీరుపై ఎమ్మెల్యే జారె ఆగ్రహించారు.

## భూ సమస్యల పరిస్కారం కోసమే భూభారతి

ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలోని రైతు వేదికలో భూభారతి పోర్టల్ అమలులో భాగంగా భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మరియు శిక్షణ కలెక్టర్ శర్మ తో కలిసి భూభారతి చట్టం అమలుపై రైతుల అవగాహన సదస్సులోవారు పాల్గొన్నారు.



06



# భద్రాచలం సమస్యలను పరిష్కరించాలి

## సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ, పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు నత్తనడకన సాగుతుండడంతో రానున్న వర్షాకాలం వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కరకట్ట పునర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కారణంగా నివాస ప్రాంతాలలో మురుగునీరు చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని కోరారు. భద్రాచలం కేంద్రంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికి భద్రాచలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు అధికారులు బయటికి చెప్పడం లేదని ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టుల పేర్లతో గందరగోళాలను సృష్టిస్తున్నారని కలెక్టర్ జోక్యం చేసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అతి సమీపంలో చెత్త వేయటంతో పాటు సాయంత్రం పూట దాన్ని తగలబెట్టడంతో పొగ వ్యాపించి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తరలించాలని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా భద్రాచలం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బందారు శరత్ బాబు సున్నం గంగా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ప్రజలకు అండగా ఉంటాం

## భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**చర్ల, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలం లోని చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు ఎర్రంపాడు గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు.కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు,చిన్న పిల్లలకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై లు కేశవ,కార్తీక్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలి




**మణుగూరు, మహా:** మేడే కానుకగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలనీ, లేదా హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరుతూ మంగళ వారం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికులు జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఇన్ చార్జి ఎస్ ఓ టు జి ఎం డి. వెంకట రామారావు కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి వేతనాల పెంపుకై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పరిస్థితని గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వేతనాలు పెరగక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్న నేటి తరుణంలో వేతనాల పెంపు అనివార్యం అని రేపు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలని ఆయన కోరారు. అదేవిధంగా బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను, మక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు అమలు చేయాలి, సివిల్ మేస్త్రీలను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి,ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలి ,కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు పిఎఫ్ లెక్కలు చూపాలి పెండింగ్ పెన్షన్ అమలు చేయాలి రక్షణ పరికరాలు యూనిఫామ్ ఇవ్వాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ కామన్ యూనిఫామ్ ఖాకీ ఇవ్వాలని సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులందరినీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి సంక్షేమ పథకాలు వేతన పెంపు అమలు చేయాలని కోరారు.

# పారదర్శకంగా మూతబడిన 2 బార్ల కేటాయింపు




**ఖమ్మం, ఏప్రిల్ -29: మహా:** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మూతబడిన 2 బార్ల లైసెన్స్ దారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మూతబడిన రెండు బార్ లకు సంబంధించి లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలో మూతబడిన రెండు 2బీ బార్లకు 112 మంది అభ్యర్థుల ద్వారా 145 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన బార్ల లైసెన్స్ దారుల ఎంపిక చేశామని అన్నారు. బార్ల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై. వేణుగోపాల్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి. కృష్ణ, ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## సిఐటియు రాష్ట్ర నాయకులు మందా నరసింహారావు



**మణుగూరు, మహా:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మణుగూరు బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్-2 లో బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలని,దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టుగా ఉండి ప్రత్యక్షంగా,పరోక్షంగా లక్షల మందికి అన్నం పెడుతున్న సింగరేణి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రభుత్వ రంగ సంస్థల పాలిట శాపంగా పరిణమించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించుకోవాలన్నా సింగరేణి సంస్థను రక్షించుకోవాలన్న కార్మికులను కట్టు బానిసలుగా మార్చనున్న లేబర్ కోడ్ లను నిలుపుదల చేయాలన్న ఐక్య పోరాటలే శరణ్యమని మే 20 తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో రాజకీయాలకతీతంగా ప్రతి సింగరేణి కార్మికుడు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భాగంగా పహల్గాం మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు టెర్రరిస్టుల ఘాతుకాన్నీ ఖండించారు. కార్యక్రమంలో మణుగూరు నాయకులు ఎం లక్ష్మారావు, సుమన్,సత్రపల్లి సాంబశివరావు,కొడిశాల రాములు, సాయి కృష్ణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాపనకుంటలో సింగరేణి వైద్య శిబిరం



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింగరేణి బొగ్గు గనుల ప్రభావిత పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు.వైద్య శిబిరంలో 105 మందికి వైద్య పరీక్షలు చేసిన ఏరియా ఆసుపత్రి వైద్యులు ఇన్నయ ఉచితంగా మందులను అందజేశారు.కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ సలగల రమేశ్ బాబు,మణుగూరు ఓ.సి మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, సేఫ్టీ అధికారి ఆర్.భాస్కర్ రావు,స్టాఫ్ నర్స్ అనంత లక్ష్మి, సిబ్బంది నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు తనిఖీలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మహా):** వేసవి రద్దీ దృష్ట్యా, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ( భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్లో మంగళవారం ప్రయాణికులు మరియు రైళ్ల భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ సందర్భంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ టి ఎస్సార్ కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ మట్టే సాయి, ఆర్ పి ఎఫ్ సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంతం మరియు రైళ్లలో మంటలు కలిగించే వస్తువులు, మాదకద్రవ్యాల రవాణా నియంత్రణ కోసం తనిఖీలు నిర్వహించారు. మరియు రైల్వే ట్రాక్‌లపై అతిక్రమించడం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు మరియు లగేజీలను తనిఖీ చేశారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.



# భగ్గుమన్న జారె

- నాకు తెలియకుండానే నా పరిధిలో అభివృద్ధి పనులా?
- తమాషాగా ఉందా డిఈ...?
- 15కోట్ల పనులు ఎలా శంఖుస్థాపన చేస్తారో చూస్తా....
- ఆర్అండ్‌బి అధికారులపై ఆగ్రహించిన ఎమ్మెల్యే జారె
- మంత్రి తుమ్మల ఎదురుగానే అశ్వారావుపేట ఎమ్మెల్యే ఫైర్
- పూసుకుంట పర్యటనలో ఘటన



## సారీ సార్... మీరంటే గౌరవం.. కానీ నేను రాను

వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాలా ఓపికగా ఎమ్మెల్యే జారె ను బ్రతిమాలుతూ ,చేయి పట్టుకొని తన కారులో తీసుకువెళ్ళే ప్రయత్నంలో , సారీ సార్....మీరంటే నాకు చాలా గౌరవం ఉంది. ఓ ఎమ్మెల్యే కు కనీస సమాచారం లేకుండా తన పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే...ఇంకా నేనెందుకు సార్....మిగతా కార్యక్రమాలకు నేను రాను ,మీరే చేసుకోండి ...అంటూ తీవ్ర మనస్థాపం చెందారు. ఐనప్పటికీ తుమ్మల పెద్దమనసుతో జారె ను విడవకుండా సర్దుబాటు చేసి కార్యక్రమంలో పాల్గొనే విధంగా సముదాయించారు. తుమ్మల కారులో తీసుకొని వెళ్ళడంతో 15కోట్ల బిటి రహదారి పనులకు శంఖుస్థాపన లు చేయకుండా నే ముందుకు సాగారు. దీంతో బిటి రోడ్డు పనులు నిలిచినట్టైంది.

**దమ్మపేట ,ఏప్రిల్29 మహా :** ఎమ్మెల్యే అంటే ఫ్లవర్ అనుకొంటిరా....? ఏమి...? ఫైర్... అంటూ ఆర్.అండ్ బి శాఖాధికారుల తీరుపై స్థానిక అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ తీవ్ర ఆగ్రహంతో ఫైర్ అయ్యారు. మండలంలోని పూసుకుంట ,కటుకూరు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏకంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎదురు గానే గాంభీర స్వరంతో రవాణా శాఖ అధికారుల తీరుపై ఎమ్మెల్యే జారె ఆగ్రహించారు. కొండ రెడ్ల గిరిజన గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు ,ప్రారంభోత్సవాలు చేయాల్సి ఉంది. ఐతే షెడ్యూల్ ప్రకారంగా మూడు హై లెవల్ బ్రిడ్జి పనులను ప్రారంభించాల్సి ఉంది. తదుపరి మరికొన్ని సంక్షేమ పథకాలను కొండరెడ్లకు పంపిణీ చేసే విధంగా షెడ్యూల్ తయారు చేశారు. ఇంతవరకు మాత్రమే ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు తెలిసిన సమాచారం.



## బీటి రోడ్డు పనులకు శంఖుస్థాపన

వినాయకపురం ఆర్అండ్‌బి రోడ్ నుండి పూసుకుంట, కటుకూరు మీదుగా రాచన్నగూడెం వరకు 15కోట్ల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణ పనులను శంఖుస్థాపన చేయాలని ఎమ్మెల్యేను కోరగా ....తన షెడ్యూల్ లో లేకుండా ఎలా చేయాలని ప్రశ్నించారు. తన నియోజకవర్గ పరిధిలో తనకు తెలియకుండా అభివృద్ధి పనులా...? అంటూ ఆర్ అండ్ బి అధికారుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అంటే మీకు లెక్కలేదా....? ఈ ప్రాంతం ఎమ్మెల్యే ని నేను అంటూ తీవ్ర మనస్థపం చెందారు

FOLLOW: @ANNTELUGU
30-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# కొండరెడ్ల కుటుంబాలకు అడవే ఆధారం

## మూడు హైలెవల్ బ్రిడ్జిలను ప్రారంభించిన మంత్రి తుమ్మల

## ఇందిరమ్మ రాజ్యంలో గిరిజనులకు పట్టనున్న మహర్ధశ

**దమ్మపేట ,ఏప్రిల్ 29 -మహా :** అడవిని నమ్ముకుని జీవించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా నెలకు ఒకసారి ఆ గ్రామాలను సందర్శించి వారి జీవన వైవిధ్య సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్ , ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకొని వెళ్లి గిరిజనులను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని పూసుకుంట ,కటుకూరు గిరిజన గ్రామాలలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి మంగళవారం మంత్రి తుమ్మల పర్యటించారు.నాలుగు కోట్ల 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టులను ఆయన ప్రారంభించారు. అనంతరం పూసుకుంట గ్రామములో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు .మారుమూల ప్రాంతాలలో నివసించే కొండరేడ్ల గిరిజన గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక విద్యా వైద్యం ,మౌలిక వసతుల కల్పనకు ఇబ్బందులు పడుతుండేవారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని గత జనవరి మాసంలో ఫారెస్ట్ వారి అనుమతి తీసుకొని కల్వర్టుల నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని తెలిపారు. నేడు ఆ కలవర్టులను ప్రారంభించి వర్షాకాలంలో ఈ గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసామని, అలాగే బీటీ రోడ్డు పనులను కూడా త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ గ్రామాలకు కరెంటు సౌకర్యం , రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఏమైనా అడ్డంకులు సృష్టిస్తే సంబంధిత ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని పోయి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. అడవిని నమ్ముకొని జీవించే కొండరెడ్ల గిరిజనులు అటవీ ఫలాలు అమ్ముకొని జీవనోపాధి పెంపొందించుకోవడం వారి హక్కు అని వారిని అటవీశాఖ అధికారులు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. కొండరెడ్ల కుటుంబాల జీవనస్థితిగతులను అధ్యయనం చేసుకొని అధికారులు నిబద్ధతగా పనిచేయాలని, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు. పిల్లాపాపలతో సుఖమైన జీవితం గడపాలని, పిల్లలందరూ విద్యావంతులు అయ్యేలాగా చూడాలని, గిరిజన రైతులకు పామాయిల్ తోటల పెంపకం , హార్టికల్చర్ కు సంబంధించిన సలహాలు సూచనలు, వెదురు సాగు, రైతులు ఆదాయ వనరులు సమకూర్చుకునే సలహాలు ఇచ్చి వారు సంవత్సరానికి రెండు పంటలు పండించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### మోడల్ రెసిడెన్షియల్ కళాశాలకు ఏర్పాట్లు

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవతో 250 కోట్ల వ్యయంతో మోడల్ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణానికి సీఎం ఒప్పుకున్నందున 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉందని ఆ భూమిని సేకరించి మోడల్ రెసిడెన్షియల్ కళాశాల శంకుస్థాపన త్వరలో ప్రారంభిస్తామని తుమ్మల హామీ ఇచ్చారు.

### కొత్తగూడెంలోని ఎర్త్ సైన్స్ యూనివర్శిటీలో ప్రావీణ్యం పొందండి

ఎక్కడా లభించని ఖనిజాలు కొత్తగూడెం జిల్లాలో దొరుకు తున్నాయని, గిరిజన యువతి యువకులు కొత్తగూడెంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ద్వారా మంచి ప్రావీణ్యం పొంది భూగర్భ జలాలలో ఉన్న ఖనిజాలను కనుగొనే విధంగా నైపుణ్యాన్ని పెంచుకొని వేరే దేశాలకు మన పేరు వ్యాప్తి చెందేలా చూడాలని గిరిజన యువకులను కోరారు. గిరిజన రైతులకు మేలు జరగాలంటే భూగర్భ జలాలు పెంపొందించు కుంటే మన భూములు సృశ్యామలం అవుతాయని తెలిపారు.

### 5 లక్షల సామాగ్రి పంపిణీ

కొండరెడ్ల గిరిజనులు జీవనోపాధి పెంపొందించుకొని కుటుంబాలను పోషించుకోవడానికి గత సమావేశంలో దరఖాస్తులు చేసుకున్న కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల విలువగల టెంట్ హౌస్, మైక్ సిస్టం , నారాయణమ్మ, యాట్ల కాంతారెడ్డి కుటుంబాలకు అందించారు.తేనెను సేకరించి అమ్ముకోవడానికి 45 వేల రూపాయల విలువగల తేనే తయారీ బాక్సులు ఐదుగురికి 9 బాక్సుల చొప్పున అందించి వారికి తేనె సేకరణ గురించి శిక్షణ ఇస్తారని , బ్యాంబో క్రాఫ్ట్ తయారీ శిక్షణ కు ఉత్సాహవంతులైన యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే డ్రైవింగ్ శిక్షణ తీసుకున్న కొండరెడ్ల యువకులకు సంబంధిత పోలీస్ అధికారులు ఆర్టీవో తో మాట్లాడి వారికి డ్రైవింగ్ లైసెన్సులు అందేలా చూడాలన్నారు.

### అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కొండరెడ్ల గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఐటీడీఏ పీవో బి. రాహుల్ అన్నారు. కొండరెడ్ల కుటుంబాల సంక్షేమం కోసం పూసుకుంట గ్రామంలోని గిరిజన రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలు 12 మంది రైతులకు అందించామని, ఐటీడీఏ ద్వారా కరెంటు మరియు మోటార్లు పదిమందికి అందించి, పంటల రక్షణకు కంచె ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయిల్ ఫామ్ తోటలు పెరగగానే అంతర్ పంటలుగా కూరగాయల మొక్కలు, మునగ చెట్లు వేసుకునేలా సలహాలు సూచనలు అందించడం జరిగిందని, ఈ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నడపబడుతున్న పాఠశాలలో ఇద్దరు టీచర్లను నియమించి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, రాజీవ్ యువ వికాస పథకానికి 19 మంది యువకులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు.

# బీఆర్ఎస్ సభ విజయాన్ని తట్టుకోలేని కాంగ్రెస్ నేతలు



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 'నగర కమిటీ' ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశం తీవ్ర రాజకీయ ఆరోపణలకు వేదిక అయింది. పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభ విజయంపై ఆనందం వ్యక్తం చేయడమే కాక, కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. పగడాల నాగరాజు మాట్లాడుతూ, ఖమ్మంలో ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ సభకు లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని, "జై తెలంగాణ" నినాదాలతో సభ ప్రాంగణాన్ని మార్మోగించినట్టు చెప్పారు. సభ విజయాన్ని తట్టుకోలేని కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీల పేరుతో ప్రజలను బెదిరించి సభకు రాకుండా చూసే ప్రయత్నాలు చేసినట్టు ఆరోపించారు. అయినా కూడా ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోనవకుండా, ఉత్సాహంగా పాల్గొనడం తమ పార్టీకి వచ్చిన ప్రజాధారాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ పాలనపై ఘాటు విమర్శలు..

పగడాల నాగరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా విఫలమయ్యాయని, ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. ఖమ్మం నియోజకవర్గానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి పాలనలో జరిగిన అభివృద్ధి ప్రాజెక్టులను గుర్తు చేస్తూ %-% సస్పెన్షన్ బ్రిడ్జి, మున్నేరు కాంక్రీట్ వాల్, నాలుగు లైన్ల రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ వంటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలగర్భంలో నెట్టేశిందని ఆరోపించారు.

### మున్సిపల్ అభివృద్ధికి అడ్డుకట్ట

డివిజన్ల అభివృద్ధికి సంబంధించి గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిష్క్రియతతో నిలిపివేసిందని ఆరోపించారు. డివిజన్లలో కార్పొరేటర్లు తరచూ రిప్రజెంటేషన్లు ఇచ్చినా, ఒక్క పనికూడా ప్రారంభించలేదని మండిపడ్డారు. మున్నేరు సీసీ వాల్ నిర్మాణంలో భూ నిర్వాసితులకు న్యాయం చేయకుండా, పనికిరాని ప్లాట్లు ఇచ్చి తప్పించుకుంటున్నారని విమర్శించారు.

### కార్పొరేటర్ల బహిరంగ సవాల్...

ఈ సమావేశంలో కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మక్బుల్, తాజుద్దీన్, బుర్రి వెంకట్, జ్యోతి రెడ్డి, భోజడ్ల రామ్మోహన్, ఎచ్చు ప్రసాద్, ఆరెంపుల వీరభద్రం, సత్తార్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత మురళి వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయనకు బీఆర్ఎస్ నాయకులపై విమర్శ చేసే స్థాయి లేదని ధ్వజమెత్తారు. బి ఆర్ ఎస్ పార్టీ సింబల్ మీద గెలిచిన నువ్వు ధైర్యం ఉంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలి," అంటూ కార్పొరేటర్లు మురళికి సవాల్ విసిరారు. తుమ్మల నాగేశ్వరరావు పాలేరు, సత్తుపల్లి, ఖమ్మం నియోజకవర్గాల్లో ఓడిన చరిత్రను గుర్తు చేస్తూ, "ప్రజలు ఎవరి సేవలు గుర్తుపెట్టుకుంటారో ఎంచుకుంటారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసినట్లే మురళి కూడా పార్టీకి మాయం చేస్తున్నాడు" అని మండిపడ్డారు.




# 139వ మే డే ను జయప్రదం చేయండి

**జూలూరుపాడు ఏప్రిల్ 29 (మహా):** కార్మిక వర్గం అనేక పోరాటాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం బానిసత్వానికి గురి చేసే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 139 వ మే డే ను జరపాలని లిసిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో మేడే గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 139 వ మేడే కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి అంబానీ ఆదానిలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతున్నందున కార్మిక వర్గం పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, నిరుపేద ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి చాంద్ పాషా, గౌరవాధ్యక్షులు గుడి మెట్ల సీతయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పత్తిపాటి మహేష్, ఆటో వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య ,పటేల్, అశోక్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సీసీఎస్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం,మహా:** ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను రాష్ట్ర డిజిపి వీరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఆంధ్రా-ఒరిస్సా అటవీ ప్రాంతాల నుండి అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినందులకుగాను రాష్ట్రంలోనే అధికంగా భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నగదు రివార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేసినా,విక్రయించినా,కొనుగోలు చేసినా అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సీసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు సిబ్బంది రవి,విజయ్,రామకృష్ణ,భాస్కర్, వెంకటనారాయణలు పాల్గొన్నారు.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**ఖమ్మం - మహా:** దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ చర్యను నిరసిస్తూ మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు అఖిల పక్ష కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. మంచికంటి భవన్లో అఖిలపక్ష కార్మిక సంఘాల జిల్లా స్థాయి సంయుక్త సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు -పాల్వంచ కృష్ణ, ఐఎన్టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కె. రాంసింగ్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించి ఏ చట్టాన్ని కార్మికుల పట్ల అభిమానంతోనో, వారి బాధలు గమనించో ఏ ప్రభుత్వం చేయలేదని భారతదేశ కార్మిక వర్గం -అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనక దశాబ్దాల పోరాటం దాగి ఉందన్నారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాసేందుకు సిద్ధమైందన్నారు. మోడీ యాజమాన్యాల లేదా శ్రమ దోపిడీదారుల పక్షాన పని చేస్తున్నారని కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా ఉన్న చట్టాలను తొలగించి కార్మికులకు పని భద్రత లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. దశాబ్ద కాలంలో -మోడీ ప్రభుత్వం సంఘటిత అసంఘటిత కార్మికుల కొరకు ఖర్చు చేసిన మొత్తం లక్ష కోట్లు కూడా లేదని కాని కార్పొరేట్ సంస్థల కోసం రూ. 16.53 లక్షల కోట్లా రుణాలను మాఫీ చేశారని వారు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెరిగిన ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాన్ని పెంచాల్సింది పోయి -తగ్గించిందన్నారు. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా -అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, నరాల నరేష్ నాయుడు (ఐఎన్టియుసి), విష్ణువర్ధన్ (సిఐటియు). ఎ. వెంకటరెడ్డి, ఐ. వెంకన్న అధ్యక్షత వహించగా -ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిఐటియు కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, టియుసిఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు నీలం రాజేష్, ఐఎన్టియు నాయకులు గుగులోత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు సరఫరాలో అంతరాయం

**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణంలో త్రాగు నీరు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయు ఇంటేక్ వెల్ పూడిక తీత పనులు చేపట్టవలసిన కారణంగా త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మిషన్ భగీరథ అధికారులు పేర్కొన్నారు.మే 1 వ తేది నుండి 7 వ తేదీ వరకు ప్రతిరోజు పూడికతీత పనులు పగటిపూట వేళలలో జరుగుతాయని,. కావున రోజు సాయంత్రం నుండి మరుసటి రోజు ఉదయం వరకు త్రాగునీటి సరఫరా చేస్తామని,దీనివలన పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా చేయలేకపోతున్నామని తెలిపారు. పూడిక తీత పనులు యుద్ధప్రాతిపదికన జరుపబడును గనుక ప్రజలందరూ ప్రత్యామ్నాయ మార్గముల ద్వారా త్రాగు నీటిని ఏర్పాటు చేసుకోవాలని, పట్టణ ప్రజలు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ నళిని కోరారు.

## స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజమల్లుకు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మహా):** కొత్తగూడెం కోర్టులో ఇటీవల స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన మెండు రాజమల్లును, మంగళవారం సీనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాద వృత్తిలో సేవలందిస్తున్న ప్రముఖులు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన మేజిస్ట్రేట్‌కు తమ అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ స్టాండింగ్ కౌన్సిల్స్ జి.వి.కే. మనోహర్ రావు, వెల్లంకి వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్ రావి విజయకుమార్, ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఊటికూరు పురుషోత్తమరావు పాల్గొని మేజిస్ట్రేట్ రాజమల్లుకు శాలువాతో సన్మానం చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , న్యాయవ్యవస్థలో మెండు రాజమల్లు సమర్థవంతమైన సేవలందిస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు, న్యాయ సేవా సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## హాజరు కానున్న పరిశీలకులు పొదేం వీరయ్య డీసీసీ అధ్యక్షులు



**మహా భద్రాచలం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం నేడు పాల్వంచలోజరగనున్నట్లు డీసీసీ అధ్యక్షులు పొదేం వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసిసి పొదెం వీరయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశం పాల్వంచలోని హొటల్ వజ్ర లో మధ్యాహ్నం 3:00 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశం కు తెలంగాణ రాష్ట్ర పిసిసి నియమించిన పరిశీలకులు ప్రమోద్ కుమార్ ,శ్రవణ్ కుమార్ హాజరువ్వనున్నారని తెలిపారు. సంస్థాగత సన్నద్ధతను సమీక్షించడానికి, అట్టడుగు స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి ఈ కీలక సమావేశాన్ని ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత మరియు మాజీ- పోటీచేసిన ఎంపీ, యం యల్ ఏ, యం ఎల్ సి, జడ్పీ చైర్మన్ లు, అన్ని మండల, పట్టణ మరియు బ్లాక్ అధ్యక్షులు, టీపీసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల నాయకత్వం, ముఖ్య నాయకులు కార్యకర్తలు, మాజీ మరియు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, ఆఫీస్ బేరర్లు, కమిటీ సభ్యులు అందరూ తప్పకుండా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

### ఎమ్మెల్యే వెంకట్రావు.. కలెక్టర్ జితేష్ వి పాటిల్



**మహా భద్రాచలం:** ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం పట్టణంలోని రైతు వేదికలో భూభారతి పోర్టల్ అమలులో భాగంగా భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మరియు శిక్షణ కలెక్టర్ శర్మ తో కలిసి భూభారతి చట్టం అమలుపై రైతుల అవగాహన సదస్సులోవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిదని, భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని అన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం-2025 ప్రకారము భూమి హక్కులు మరియు భూ సమస్యల సత్వర పరిష్కారం జరగడానికి అవకాశం ఉందని, మారుమూల ప్రాంత గిరిజన రైతులు భూ సమస్యలను ఈ భూభారతి చట్టం ద్వారా శాశ్వతంగా పరిష్కారం చేసుకోవచ్చని రైతులకు సూచించారు. భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు సంబంధిత రెవెన్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని, భూ సమస్యల విషయంలో అధికారులు ఎవరైనా సహకరించకపోతే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి కానీ, నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాసరావు, రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రేషన్ కార్డు లబ్ధిదారుడికి నూతన రేషన్ కార్డును మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ అందజేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతు పదేళ్ల నుండి నిరుపేద కుటుంబాలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డు కలను నెరవేర్చినది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దమ్మున్న నాయకుడు అన్నారు.పది సంవత్సరాలు తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా రేషన్ కార్డు అందజేయని ఘనత ఆనాటి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద మరియు మహిళా ప్రభుత్వం అని మరోసారి నిరూపించినందుకు ముఖ్యమంత్రి కి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు గాండ్ల సురేష్, మైనార్టీనాయకులు ఎండి రహీంపాషా,నాయకులు ,అప్పన నరేష్ పాల్గొన్నారు.





# భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం

పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం

**మణుగూరు,మహా:** భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం బూర్గంపాడు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహి%శీ%చిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఆర్డీఓ దామోదర్ లు మాట్లాడుతూ భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరై రైతులకు పలు అంశాలు జిల్లా కలెక్టర్ వివరించారు. భూ భారతి ద్వారా రైతుల భూములు సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాపులతో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇస్తారన్నారు.దీని వల్ల భూములు కబ్జా చేయడానికి అవకాశం ఉండదని రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందని.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చున్నారు,భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడిఓ తాతారావు, బూర్గంపాడు ఎమ్మార్వో ముజాహిద్,ఎంపిడిఓ,ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,యువజన నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెడ్ ఆఫీస్ వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మహా):** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని, కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు భూక్యా రమేష్, యాకయ్య లు పిలుపునిచ్చారు. మంగళవారం సింగరేణి ఓసి ,ట్రాన్స్పోర్ట్, సివిల్ ,పార్క్ వర్కర్స్, ప్లంబింగ్ వర్కర్స్ ,ఆర్ సి హెచ్ పి, కార్పొరేట్ , ఏరియా సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఎసి నాయకులు మాట్లాడుతూ, అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారన్నారు. కనీస వేతనాలు (ప్రభుత్వ ఉత్తర్వు) జి ఓ 22 అమలు చేయాలని డిమాండ్



చేశారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు . మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఏసి ఆద్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ నెల 30 తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అనిల్ రాజ్ రవి ఉప్పెర్ల ప్రశాంత్ గుగులోత్ సక్రాం సంజీవ్ రాజేష్ పద్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అన్యాయం



**కారేపల్లి, మహా:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అన్యాయంపై పేదల అందోళనకు దిగిన ఘటన మంగళవారం కారేపల్లి మండల ఉసిరికాయలపల్లిలో జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు గతం గ్రామసభ పెట్టిన ఎంపిక చేసిన వారికి రాకుండా అనర్హులకు ఇండ్లు మంజూరు కావటంతో పేదలు అగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాధితులు ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట అందోళనకు దిగారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి మల్లయ్యలు మాట్లాడుతూ గ్రామసభలో ఏకగ్రీవంగా 40 మంది నిరుపేదలను ఎంపిక చేసి అధఇకారులు ఇవ్వటం జరిగిందన్నారు. ఆ జాబితాను పక్కన పెట్టి కాంగ్రెస్ కార్యకర్తల కమిటీ అయిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేదలు, ఇండ్లు లేనివారిని పక్కన పెట్టి, తమ కార్యకర్తలు, గ్రామంలో లేని పలుకుబడి కల్గినవారి ఇండ్లు మంజూరు చేశారని దుయ్యబట్టారు. నిజమైన పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదని అధికారులు వెంటనే రీ సర్వే చేసి అర్హులకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యదర్శి నిరంజన్ కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లాకావత్ చంద్రశేఖర్, బీ.బాలు, దాసరి సైదులు, ఎం.బాలుచౌహన్, లలితమ్మ, రవికుమార్, వాంకుడోత్ చిన్నా, రాములు వినోజ్ కుమార్, జీ.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## సోసైటీ ని సందర్శించిన డీసీసీబీ సీఈవో



**కారేపల్లి, మహా:** కారేపల్లి సహకార సంఘాన్ని ఖమ్మం డీసీసీబీ సీఈవో వెంకట అదిత్య మంగళవారం సందర్శించారు. సోసైటీ పరిసరాలు, ఎరువుల గోడౌన్ను పరిశీలించారు. డీసీసీబీ బ్యాంకు విస్తరణలో భాగంగా అవసరమైన భవననిర్మాణానికి కావల్సిన స్థలాలను ఆయన పరిశీలించారు. సోసైటీ కి చెందిన స్థలంలో బ్యాంకు నిర్వాహణకు కావల్సిన భవన నిర్మాణం చేయటంపై సాధ్యసాధ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం సోసైటీ కార్యాలయం, డీసీసీబీ బ్రాంచిలో సమీక్షనిర్వహించారు. సోసైటీ అందిస్తున్న సేవలు, రుణాలు, ఆర్ధిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సోసైటీ ద్వారా దీర్ఘకాలిక రుణాలను అందించాలని కార్యదర్శిని ఆదేశించారు. కారేపల్లి సోసైటీ ఫార్మర్ ప్రోడ్యూసర్ ఆర్గన్నైజేషన్ గా ఎంపికైందని ఎఫ్పీవో గా రైతులకు అవసరమైన ఉత్పత్తి, సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సోసైటీలో నగదు రహిత లావాదేవీల నిర్వాహణపై యూపీఏ కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. సీఈవో వెంట డీజీఎం వేణుగోపాల్, ఏజీఎం ప్రవీణ్కుమార్, కారేపల్లి బ్రాంచి మేనేజర్ బాల రవికుమార్, సూపర్వైజర్ కొంగర వేణు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## పండ్రేగుపల్లి గ్రామస్తులు ఆందోళన



**ముదిగొండ ఏప్రిల్ 29 మహా:** రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలు చోటుచేసుకుకోని అర్హుల పేర్లు రాలేదని నిరసనగా మండలపరిధిలో పండ్రేగుపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ పాము సిల్వరాజు మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీల వారు రాసిచ్చిన పేర్లే ప్రభుత్వము లిస్టులో చేర్చి పంపించిందని ఆవేదన వ్యక్తం చేశారు.నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చోటు లేకుండా చేశారని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారి పేర్లను మాత్రమే,అర్హత లేకుండా లిస్టులో చేర్చటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వెంటనే రద్దు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అర్హత ఉండి ఇల్లు నిర్మించుకునే వారికి ఇందిరమ్మ పథకం వర్తింపచేయాలన్నారు.రీ సర్వే నిర్వహించి అర్హత ఉన్న పేద వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే ఆందోళనలు ఉదృతం చేస్తామని పాము సిల్వరాజు హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతపత్రాన్ని మండల పరిషత్ సూపర్డెంట్ బండి భాస్కరరావుకు అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఓబినబోయిన అమరయ్య, మాజీ ఎంపీటీసీ బంక మల్లయ్య,ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంకు తాళం



**ముదిగొండ ఏప్రిల్ 29 మహా:** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకులు చోటు చేసుకున్నాయని అర్హులకు,బదులు అనర్హులు పేర్లు వచ్చాయని నిరసిస్తూ మండలపరిధిలో వనంవారికిష్టాపురంలో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తోపాటు,ఇందిరమ్మ కమిటీకి చెందిన కొందరిని మంగళవారం పంచాయతీ కార్యాలయంలో లోన ఉంచి తాళం వేసి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అర్హత ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేర్లు రాలేదని పంచాయతీ కార్యదర్శి,కమిటీతో గ్రామస్తులు వాగ్వావాదానికి దిగారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి గ్రామపంచాయతీ కార్యాలయం తాళం తీసి లోన ఉన్న కార్యదర్శులతోపాటు,కమిటీ సభ్యులను బయటకు తీసుకొచ్చారు.ఇందిరమ్మ ఇండ్లపై మరోసారి సర్వే నిర్వహిస్తామని కార్యదర్శి శ్రీనివాస్ చెప్పటంతో వివాదం సద్దుమణిగింది.

## గిరిజనులమనే చిన్నచూపుతోనే మంత్రి పర్యటనకు ఆహ్వానం లేదు



**దమ్మపేట ,ఏప్రిల్ 29 -మహా :** తాము అమాయక గిరిజనులం కాబట్టే రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనలో తమకు ఆహ్వానం లేదని , అశ్వారావుపేట నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వాసం రాణీ ఆగ్రహించారు. దమ్మపేట మండలంలో మంగళవారం జరిగిన పూసుకుంట ప్రోగ్రాం ప్రోటోకాల్ రగడకు నాంది పలికింది. ఏకంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ కే ప్రోటో కాల్ అందజేయకుండా ,తన పర్మిషన్ లేకుండా నే కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం భాదాకరమని , రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల ముందే అధికారులపై రగిలిపోయారు. అనుభవశాలి ఐన తుమ్మల సముదాయించి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళడం జరిగింది. కానీ ప్రోటో కాల్ ఉన్న నియోజకవర్గ స్థాయి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాణి ని మాత్రం అటు అధికారులు ,ఇటు మంత్రి పట్టించుకోకపోవడంతో తీవ్ర మనోవేధనకు గురయ్యారని వాపోయ్యారు.

## తీరు మార్చుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల



**దమ్మపేట ,ఏప్రిల్29 -మహా :** అధికారులు ఎప్పటికప్పుడు తమ తీరు మార్చుకోవాలని , లేకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని అధికారులను సభా సమక్షంలో అదేశించారు మంత్రి తుమ్మల. మంగళవారం మండలపరిదిలోని పూసుకుంట గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ కు సమాచారం లేకుండా ప్రోగ్రాం ఏర్పాటు చేసిన అధికారులపై రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహించారు. ఎప్పుడైనా అధికారిక కార్యక్రమానికి జిల్లా కలక్టర్ ఆదేశానుసారం క్రింది స్థాయి ఉద్యోగులు తమ విధులను నిర్వహించుకుంటూ పోతే ప్రభుత్వం సాఫిగా ముందుకు వెళుతుందన్నారు. కొంతమంది అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రావద్దన్నారు. ఎవరికి ఇచ్చే గౌరవం వారికి ఇవ్వాలని ,ఈ విషయంలో ఆర్ అండ్ బి అధికారులు చేసిన తప్పును మరే ఇతర అధికారులు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉంటుందని ,సర్పంచ్ మొదలుకొని ప్రతి ప్రజా ప్రతినిధికి ప్రోగ్రాం నిర్వహించే శాఖాధికారులు తప్పని సరిగా ,నేరుగా తెలియజేయాలని ఆదేశించారు. మరొకసారి ఇటువంటి తప్పులు జరగకుండా సరిచూసుకోవాలని ఆదేశించారు.




# ఉగ్ర దాడులను ఖండిస్తూ ఎమ్మెల్యే పాయం నిరసన

**మణుగూరు,మహా:** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని పాయం అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దారుణ దాడికి తగిన శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని సూచించారు పార్టీల నాయకులు కార్యకర్తలు కలసి కొవ్వొత్తులతో నిరసన తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం తప్పిన ప్రమాదం

**ముదిగొండ ఏప్రిల్ 29 మహా:** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓకుటుంబానికి పెద్ద ప్రమాదమే తప్పిన ఘటన మండలపరిధిలో పెద్దమండవ గ్రామంలో మంగళవారం జరిగింది. విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామంలో విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్న సమయంలో 32 కెవి లైన్ కు విద్యుత్ తీగలు తగలడంతో పఠాన్ హుస్సేన్ మియా అనే వ్యక్తి ఇంటికి విద్యుత్ షాక్ రావటంతో ఇంట్లో సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.దీంతో కుటుంబసభ్యులు భయంతో బయటికి పరుగులు తీసి ప్రాణాలను కాపాడుకున్నామని హుస్సేన్ మియా కుటుంబ సభ్యులు తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతాయుతంగా విద్యుత్ పనులు చేపట్టాలని గ్రామస్తులు హితోవు పలికారు.





# కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్!

## రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 మహా:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని సుర్దేపల్లి లో మంగళవారం జరిగిన భూ భారతి చట్టం పై అవగాహాన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏ పని చేసినా ప్రజలకు ఉపయోగపడాలని చేస్తుందని అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం ఒక జీవో తీసుకొస్తే ప్రజల సమస్యలు తీర్చేది గా ఉండాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో హాడావుడి గా తన కుటుంబానికి దోచిపెట్టాలని అరరహితంగా ధరణి ని తీసుకొచ్చారని అన్నారు. ధరణి 2020 చట్టం ఫలితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయిందని అన్నారు. 18 రాష్ట్రాలలో రెవిన్యూ చట్టాలను పరిశీలించి భూ భారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. 2025 భూ భారతి చట్టం తీసుకొచ్చి ప్రజలకు అంకితం చేశామని అన్నారు. గత బీఆర్ఎస్ తీసుకొచ్చిన ధరణి చట్టం లో విధి విధానాలు లేవన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేసిన భూ భారతి చట్టం లో అన్ని విధి విధానాలు అమలు చేశామని అన్నారు. నేలకొండపల్లి మండలం లోని 2300 అప్లికేషన్ లు వచ్చాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 40 శాతం సాదా జైనామా అంశాలే పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో 9 లక్షల 26 వేల మంది సాదా బైనామా కి అప్లికేషన్ లు పెట్టుకున్నారని అన్నారు. అసలు ధరణి లో సాదా బైనామా ఊసేలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిస్థితి చూసి దుఖం అగడం లేదని కేసీఆర్ చెపుతున్నారని.. ఎందుకు ఉద్యోగం పీకారని...లేక పేద వారు సన్న బియ్యం తింటున్నారనా...భూమి సమస్యలు పరిష్కరమవుతున్నాయని కడుపు మండుతుందా అన్నారు. అనాటి ప్రభుత్వం లో మంత్రులను కూడ కలిసే పరిస్థితి లేదని అన్నారు. ధనిక రాష్ట్రం ను అప్పుల పాలు చేస్తే...అప్పులు తీర్చుకుంటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. అనాడు ధరణి ఉన్నప్పుడు భూమి ఉన్న ప్రతీ అసామి భయానికి గురయ్యేవారని అన్నారు. ఇప్పుడు భూ భారతి చట్టంలో రైతుల అన్ని సమస్యలు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనాడు ఇందిరాగాంధీ పేదలకు "భూముల పంపిణీ చేసిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక'. చేసిన నాలుగు మండలాల్లో రేపటికి రెవిన్యూ సదస్సులు పూర్తవుతాయని అన్నారు. భూ వివాద రహిత మండలాలు గా ఈ నాలుగు మండలాలు ఉంటాయని అన్నారు. మే 5 నుంచి రాష్ట్రంలో మిగతా జిల్లాలో ఒక్కో మండలం ను పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకుంటామని అన్నారు. జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ రెవిన్యూ గ్రామం కు అధికారులు వస్తారని అన్నారు. ఆగస్టు 15 లోపు మొదటి పేస్ లో రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో 15 రోజులలో నాలుగు వేల మంది సర్వేయర్ లను తీసుకుని ప్రతీ మండలానికి ఐదుగురు నునియమిస్తామని అన్నారు. కాంట్రాక్టు సర్వేయర్ లతో పాటు 1000 మంది ప్రభుత్వం సర్వేయర్ లను తీసుకుంటామని అన్నారు. 23 వేల మంది రెవిన్యూ సిబ్బంది ని రోడ్డు న పడేశారని అన్నారు. భూ భారతి చట్టం లో అనేక కొత్త కార్యక్రమాలు తీసకొచ్చినట్లు తెలిపారు. వేరే రాష్ట్రంలో చట్టం అమలు చేయాలన్న మన భూ భారతి చట్టం చూసి అమలు చేస్తారని అన్నారు. జూన్ 2 నుంచి యువత కు రాజీవ్ యువ వికాసం పధకం అమలు చేస్తామని అన్నారు. అంతకు ముందు నాచేపల్లి లో రహదారి నిర్మాణం కు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజిమ్మిలాఖాన్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. శాఖమూరి రమేష్, వజ్జా రమ్య, వెంకన్న, గరిడేపల్లి రామారావు, బచ్చలకూరి నాగరాజు, భద్రయ్య, . బోయిన వేణు, చెరువు స్వర్ణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని అధికారి ఎదుట కన్నీళ్లు పెట్టుకున్న మహిళ



**ముదిగొండ ఏప్రిల్ 29 మహా:** ఇందిరమ్మ ఇండ్లు రాలేదని మునస్థాపంతో మండల పరిషత్తు కార్యాలయం సూపర్డెంట్ బండి భాస్కర్ రావు ఎదుట పండ్రేగుపల్లి గ్రామానికి చెందిన ఓ పేద మహిళ మంగళవారం కన్నీళ్లు పెట్టుకొని ఏడ్చింది. తనకు ఇల్లు లేదని,ఇందిరమ్మ ఇల్లు వస్తే నిర్మాణం చేసుకుందామని ఏడ్చుకుంట అధికారికి ఆ మహిళ వివరించింది.ఆసంఘటనను చూసిన అధికారితోపాటు,పలువురు కండ్లు చెమ్మగిల్లాయి.

## రోడ్డు ప్రమాదంలో సౌత్ కొరియా వ్యక్తులకు గాయాలు





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 29 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోభానగర్ గ్రామం వద్ద జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఏడుగురికి గాయాలయ్యాయి. పూర్తి వివరాల్లోకెళితే బూర్గంపాడుకు చెందిన ఓ కుటుంబం కారులో హైదరాబాద్ కు ప్రయాణమయ్యారు. మరొక వాహనంలో సౌత్ కొరియాకు చెందిన టూరిస్టులు భద్రాచలం రాములోరి దర్శనానికి వెళ్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే వినోభానగర్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఆళ్లపల్లి మండలం రామానుజగూడెం గ్రామానికి చెందిన వానపాకుల సాంబశివరావు (24) కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఏడుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణం కావచ్చని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటనలో ఇద్దరికి కాళ్లు విరగ్గా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం

## టియుడబ్ల్యుజె (ఐజెయు) నేతలతో మంత్రి పొంగులేటి

**ఖమ్మం - మహా:** రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని రాష్ట్ర సమాచార ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.రాష్ట్ర కమిటి పిలుపుమేరకు జర్నలిస్టులు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలపై టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం హెలిప్యాడ్ వద్ద మంత్రి పొంగులేటికి వినతిపత్రాన్ని అందజేశారు.అక్రడేషన్ల గడువు పూర్తి అయ్యి పది నెలలు పూర్తి అయినప్పటికి ఇంకా కొత్త అక్రిడేషన్ల కార్డులను మంజూరు చేయకపోవడంపై మంత్రి స్పందిస్తూ కొత్తగా అక్రిడేషన్ల జారీపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు ఒక కమిటిని ఏర్పాటు చేయగా ఆ కమిటి నివేధిక ను కూడా అందజేసిందని, ఆ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ నివేధకంపై ఇంకా ఏమైనా ఉంటే అందరితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇతరాత్ర సమస్యలపై త్వరలో జర్నలిస్టు సంఘాలతో కూడా సమావేశం అవుతామన్నారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పలు సమస్యలను మంత్రి ద్రష్టికి తీసుకేళ్ళారు.గత 60 సంవత్సరాలలో జర్నలిస్టుల వృత్తి నిర్వహణకు సంబంధించి అనేక కమిటీలను, సంక్షేమ కార్యక్రమాలను సాధించుకుందని అయితే గత పదేళ్ల కాలంలో అవి సరిగ్గా అమలు కాకుండా పోయాయని వీటన్నిటినీ సరిదిద్ది జర్నలిస్టులు, మీడియా సంస్థలు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించవలసిందిగా కోరారు . తెలంగాణ స్టేట్ లెవెల్ మీడియా అక్రెడిటేషన్ కమిటీ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ.వేజ్ బోర్డు సిపార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ.జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ లను అధికారికంగా ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న మాదిరిగా లిజర్నలిస్ట్స్ హెల్త్ స్కీమ్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను కూడా సత్వరమే పరిష్కరించాలని కోరారు.ఖమ్మం నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వం " స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి"కి 23.2 ఎకరాల స్దలాన్ని కేటాయిస్తూ అనాటి మంత్రి వర్గం తీర్మాణం చేసి జీవోలను కూడా వెలువరించాయి.కావున స్దంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే సోసైటికి అప్పగించే విధంగా తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయగా దానికి మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గుర్తింపు పొందిన యూనియన్ లతో సమావేశం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, జనార్ధనాచారి, పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ఏలూరు వేణుగోపాలరావు, మేడి రమేశ్, కళ్యాణ్, గోసుల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం - మహా:** యాసంగి పంట చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు, భూభారతి చట్టం అమలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు త్వరగా చెల్లింపులు చేసేలా వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. యాసంగి పంటకు గాను జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 83 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను రైతులకు 85 కోట్ల 30 లక్షల రూపాయల చెల్లింపులు కూడా పూర్తి చేశామని, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద మరో 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని అధికారులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్స్ కు తరలించాలని మంత్రి అన్నారు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ కోతలు ఉండడానికి వీలులేదని, రైతులకు ఎక్కడ నష్టం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరత రాకుండా చూసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి భూభారతి రైతు సదస్సుల ద్వారా నేలకొండపల్లి మండలంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. మనం 20 రెవెన్యూ గ్రామాలకు ఇప్పటివరకు 2380 దరఖాస్తులు స్వీకరించామని, వీటిలో వెంటనే పరిష్కారం చూపేందుకు అవకాశం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రైతులకు భూ భద్రత కల్పించేందుకు ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పూర్తి స్థాయిలో వినియోగించాలని, సాదా బైనామా దరఖాస్తులను వంద శాతం పరిష్కరించాలని, భూ భారతి చట్టం రూల్స్ ను తూచా తప్పకుండా పాటించాలని, నిర్దేశిత సమయంలో దరఖాస్తుల పరిశీలన జరగాలని, కార్యాలయం చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం ఉండకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ చేయాలని అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న నిర్మాణాల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తే లక్ష రూపాయ లను ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన లబ్ధిదారుల జాబితాను మరో సారి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులు ఎవరైనా ఉంటే తీసి వేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు గ్రౌండ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని, ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఇబ్బందులు ఉంటే వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, డిఏఓ పుల్లయ్య, డిసిఓ గంగాధర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, పాల్గొన్నారు.

